




TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక








సంపుటి: 16 | సంచిక : 69 | గురువారం 2. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టొద్దు..

- నితిన్ నబీన్?కు మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్
- తెలంగాణ ప్రజలకు బీజేపీ అవసరం లేదు
- ఎంత రెచ్చగొట్టినా ఎలాంటి ధోకా లేదు



## సికింద్రాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

- టీఆర్ ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత హాజరు
- పాల్గొన్న మహిళలు, యువత పెద్దలు
- తెలంగాణ రాష్ట్ర సాధన ప్రజల ఆకాంక్షల నెరవేర్పు కోసమే..







## ఆదాయ సమీకరణపై అధికారులు సీరియస్‌గా దృష్టిసారించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఆదాయ సమీకరణపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు
- ఎక్సైజ్, మైనింగ్, ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలి.
- ఆదాయ సమీకరణ కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసుకుని నిరంతరం ఫాలో అప్ చేయాలి
- ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలి
- భూసేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలి
- ఊహాజనిత బడ్జెట్ కాకుండా వాస్తవికత ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలి.
- వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ శాఖలు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఆదాయ సమీకరణపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. "హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై దృష్టిసారించాలి. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలి. ఆదాయ సమీకరణ కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసుకుని నిరంతరం ఫాలో అప్ చేయాలి. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి లబ్ధిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసుకోవాలి. పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలి. భూసేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలి. ఊహాజనిత బడ్జెట్ కాకుండా వాస్తవికత ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాలి" అని సీఎం దిశానిర్దేశం చేశారు.

## మేడిగడ్డ నీటిని తరలించకపోవడం దుర్మార్గం

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం
- తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ కీలక పాత్
- అలాంటి ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో విఫలం
- రైతులకు సాగునీరందించే కేసీఆర్ కాళేశ్వరం నిర్మించారు



## బండి భగీరథ్ పోక్సో కేసులో బాధితురాలికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్ తెలంగాణ వాణి)



పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ పిటిషన్‌పై ఇవాళ తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. తనపై నమోదైన కేసు తప్పుడుదని, ఇదంతా పూర్తిగా రాజకీయ ప్రేరేపితంగా జరిగిన వ్యవహారమని భగీరథ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని పోలీసుల విచారణకు సహకరిస్తున్నానని పేర్కొంటూ తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే నిందితుడి బెయిల్ అభ్యర్థనపై బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉన్నందున, ఈ విషయమై కౌంటర్ దాఖలు చేయాలంటూ బాధితురాలికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది. కాగా ఓ మైనర్ బాలికను లైంగికంగా వేధించిన వ్యవహారంలో బండి బగీరథ్ పై పేట్‌బషీరాబాద్ పోలీసుస్టేషన్‌లో మే 8న పోక్సో కేసు నమోదైంది. అనంతరం పరారైన భగీరథ్‌ను మే 16న పోలీసులు అరెస్టు చేసి, చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ క్రమంలో తన ఇంజినీరింగ్ పరీక్షలు రాసేందుకు వీలుగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు భగీరథ్?కు మధ్యంతర బెయిలు మంజూరు చేసింది. గత ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు మధ్యంతర బెయిలు లభించింది. అయితే బెయిల్ గడువు ముగియడంతో గత గురువారం తిరిగి అతడిని చర్లపల్లి జైలుకు అధికారులు తరలించారు. ఈ క్రమంలో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ విచారణకు రావడంతో ఎల్లుండి హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోనుంది అనేది ఉత్కంఠగా మారింది.

## కర్రలు కూలి

### ఐదంతస్తుల భవనం నుంచి పడి ముగ్గురి దుర్మరణం

టోలిచౌకీలో కూలిన భవనం

## హైదరాబాద్‌లో ఏఐ ట్రాఫిక్ సిగ్నల్స్.. అనలాగ్, మెగా సంస్థలతో సర్కార్ బిగ్ డీల్

- మౌలిక వసతుల రంగాన్ని సరికొత్త సాంకేతికతతో తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు
- ఎంసీఆర్ హెచ్ఆర్డీలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రుల సమావేశం
- నీటి లీకేజీలను ముందే గుర్తించడం, స్మార్ట్ పవర్ మేనేజ్‌మెంట్ వంటి సేవలు సాధ్యం
- ఇరు సంస్థలకు పలు కీలక సూచనలు చేశారు.
- హైదరాబాద్ నగరంలోని అన్ని ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఒకే గొడుగు కిందికి తెస్తూ ఇంటిగ్రేట్ చేయాలి
- సమర్థవంతంగా క్రమబద్ధీకరించేందుకు

ఈ వ్యవస్థను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్



## భారీ గోల్డ్ స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు

- రూ.55 కోట్ల విలువైన 37 కేజీల బంగారం సీజ
- గౌహతి సిటీ పోలీసులు నగరంలోని ఖార్ఘులిలో పట్టివేత
- మహారాష్ట్రకు చెందిన నిందితుడి అరెస్ట్..



## రేవంత్.. చర్చకు నేను రెడీ.. డేట్, టైమ్ ఫిక్స్ చేయండి

హైదరాబాద్ తెలంగాణ వాణి)

కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయిందని.. ఇప్పటివరకు ఏం చేశారో ఆ పార్టీ చెప్పుకోలేకపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆం అన్నారు. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ.3.50లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పుల కారణ ంగా ఢిల్లీకి వెళితే ఇజ్జత్ పోతోందంటున్న సీఎం.. 72 సార్లు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?అని సీఎం విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తేదీ, సమయం ఫిక్స్ చేయాలన్నారు. "తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా కేసీఆర్ తీర్చిదిద్దారు. 2014-15లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 26లక్షల హెకార్లు మాత్రమే. కేసీఆర్ అధికారం నుంచి దిగేపోయే నాటికి ఆ సంఖ్య 59 లక్షల హెక్టార్లకు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది.

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ.3.50లక్షల కోట్ల అప్పు మాత్రమే
- సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు
- 72 సార్లు ఢిల్లీకి ఎందుకు వెళ్లారో చెప్పాలి
- కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయింది
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?
- కేంద్రం సహకరించకపోయినా అద్భుతాలు చేశాం
- కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు
- వైఫల్యాలు ఎండగట్టకపోతే రాజకీయాల నుంచి తప్పుకొంటా
- అద్భుతమైన ప్రగతిభవన్ ఉంటే దాన్ని వదిలేసి రూ.200 కోట్లతో మరో క్యాంపు కార్యాలయం నిర్మించారు.



## బాబ్లీ గేట్లు ఎత్తి.. నీటిని విడుదల చేసిన అధికారులు



ముథోల్: మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్ల ద్వారా మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని విడుదల చేశారు. నిర్మల్ జిల్లా ధర్మాబాద్ తాలూకా బాబ్లీ సమీపంలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లను పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జులై ఒకటి నుంచి అక్టోబర్ 28 వరకు ఈ గేట్లను తెరిచి ఉంచుతారు.

# పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ప్లాస్టిక్ భూతం



ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా.. ప్రజలు వినియోగిస్తూనే ఉన్నారు. 50 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ విని యోగాన్ని పూర్తిగా నిషేధించారు. దీనిని పక్కాగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా నగరాలు, పట్టణాలు మొదలు గ్రామాల్లోని వీధులు, మురుగకాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయి. రోగాలు పెంచుతున్నాయి. ప్లాస్టిక్‌ను భూమిలో వేస్తే నేల కలుషితమవుతోంది. కాలిస్తే విషవాయువులు వాతావరణంలో కలిసి పర్యావరణం దెబ్బతింటోంది. జీవ మనుగడపై దుష్ప్రభావం కలిగించే ప్లాస్టిక్ నిషేధంలో నగర, పురపాలక సంస్థలు, పంచాయతీ అధికార యంత్రాంగం వైఫల్యం చెందాయనే ఆరోపణలు లేకపోలేదు.

రాష్ట్ర రాజధాని మొదలు మారుమూల పల్లెల్లో కూడా ప్లాస్టిక్ భూతం తన విషపు కోరలతో వాతావరణాన్ని దెబ్బతీస్తూ వస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుమేరకు 50 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగిస్తే అధికారులు దాడులు చేసి జరినామా వేయవచ్చు. రూ.500 నుంచి రూ.5 వేలకుపైగా అపరాధ రుసుం విధించవచ్చని అధికారులే చెబుతున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో అధికారులు చేపడుతున్న దాడులు నామమాత్రమే.

ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పారేస్తున్నారు. మురుగు కాల్వల్లో వేయడం వల్ల నాలాలకు అడ్డంపడి మురుగు రోడ్లపైకి చేరుతోంది. కల్వర్టులకు అడ్డంగా చేరి వర్షం వస్తే రోడ్లు చెరువుల్లా మారుతున్నాయి. దుకాణదారులు డ్రైనేజీలపై బండలు వేయడం, వాటి కింద ప్లాస్టిక్ ఇరుక్కుపోయి పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. 50 మైక్రాన్ల లోపు ప్లాస్టిక్ వినియోగం నిషేధం ఉన్నా.. అమలు చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలున్నాయి. ప్లాస్టిక్ వాడకం వల్ల భూతాపం పెరుగుతుందని పలు అధ్యయనాలు నిగ్గుతేల్చాయి. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల్లోని ఆహార పదార్థాలు తినడం వల్ల ప్రమాదకరమైన 'కార్సినోజన్లు' శరీరంలో చేరి క్యాన్సర్‌కు దారితీస్తుందని, చర్మ వ్యాధులు, సంతానలేమి వంటి సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంట్లో మిగిలిన ఆహారం, కూరగాయల వ్యర్థాలు ఈ బ్యాగుల్లో వేసి చెత్తకుండీల్లో వేస్తున్నారు. వీటిని మూగజీవాలు తిని మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ భూమిపొరలో చేరి భూగర్భ కాలుష్యం ఏర్పడుతోంది. ప్లాస్టిక్ కాల్చివేయడం వల్ల అందులోని రసాయనాలు వాతావరణంలో కలిసి మానవ, జీవరాశుల మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పర్యావరణ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ప్లాస్టిక్ వినియోగించకుండా ఉండేలా ప్రజల్లో అధికారులు చైతన్యం తీసుకురావాల్సి ఉంది. అలాగే నిషేధిత ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో లేకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వ్యాసకర్త
సీనియర్ జర్నలిస్ట్
అఫ్జల్ పఠాన్

# 25 ఏళ్ల నిరీక్షణకు తెర....

- వేములవాడలో రూ. 80 లక్షలతో షాదీఖానా పునర్నిర్మాణ పనుల ప్రారంభం
- ప్రత్యేక చొరవ చూపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ముస్లీం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం



**వేములవాడ,జూలై 01 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
వేములవాడ పట్టణ ముస్లీం మైనారిటీల పాతికేళ్ల నాటి నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. గత 25 సంవత్సరాలుగా సగం పనులతో నిలిచిపోయి, ఎలాంటి పురోగతికి నోచుకోని స్థానిక షాదీఖానా (ముస్లీం కళ్యాణ మండపం) పునర్నిర్మాణ పనులకు బుధవారం ఘనంగా శ్రీకారం చుట్టారు.?స్థానిక ముస్లీంలా దశాబ్దాల నాటి అవసరాన్ని, ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ఆయన ప్రభుత్వం నుండి రూ. 80 లక్షల నిధులను మంజూరు చేయించారు.

**ఘనంగా ప్రారంభమైన పనులు :**
వేములవాడ పట్టణ ముస్లీం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ ఆధ్వర్యంలో బుధవారం ఈ పునర్నిర్మాణ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్రమ్ మాట్లాడుతూ పాతికేళ్లుగా పెండింగ్‌లో ఉన్న షాదీఖానా సమస్యను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పరిష్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రూ. 80 లక్షల నిధులతో ఈ భవనం పూర్తయితే పేద, మధ్యతరగతి ముస్లీంల శుభకార్యాలకు ఎంతో వసతిగా మారుతుందని హర్షం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో ముస్లీం కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అత్యంత కీలకం : ఎమ్మెల్యే చింత ప్రభాకర్




సదాశివపేట : జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా సదాశివపేట పట్టణంలోని శ్రీ ఆద్య మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మాస్టర్ హెల్త్ చెక్-అప్ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు.తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ రోగుల ఆరోగ్యమే లక్ష్యంగా సేవ చేస్తున్న ప్రతివైద్యుడు సమాజానికి నిజమైన సేవకుడని పేర్కొన్నారు. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, ఆరోగ్యం పై అవగాహన కల్పించడంలో, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడంలో వైద్యుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా డాక్టర్లకు రవీంద్రనాథ్, అభినవ్, హరీష్ రెడ్డిలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింత గోపాల్, చీల మల్లన్న, మొబీన్, సుధీర్ రెడ్డి , డాకూర్ అశోక్ గౌడ్, చిన్నాకర్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

- వెయ్యికి పైగా ఎకరాల్లో నాటేందుకు ప్రణాళికలు
- జిల్లాలో ఎరువులకు కొరత లేదు
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల,జూలై 01 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పంటల వైవిధ్యం, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అలాగే రైతు వేదికలు, పీఏసీఎస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘ కాలం పాటు ఆదాయం సమకూరుతుందని వివరించారు. జిల్లాకు సరిహద్దులోని సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.వెయ్యిపైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్, మొక్కలు పంపిణీ చేసే కంపెనీలు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు.బుధవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని వెల్లడించారు. గొల్లపల్లిలో రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారాని తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దృష్ట్యా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని పిలుపు నిచ్చారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో మళ్లీ అక్రమాలా?

- సుజాతనగర్ మండలంలో కేవైసీ ముఖ గుర్తింపు వ్యవస్థకూ గండి?
- డిజిటల్ ఫొటోలతో హాజరు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు
- కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు
- విచారణకు గ్రామస్థుల డిమాండ్
- నోటీసులు జారీ చేశామని ఏపీవో వివరణ







**సుజాతనగర్, జూలై 1 (తెలంగాణ వాణి)**
సుజాతనగర్ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై మరోసారి అక్రమాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో సామాజిక తనిఖీల్లో అవకతవకలు వెలుగుచూసినా, ప్రస్తుతం కూడా కేవైసీ ఆధారిత ముఖ గుర్తింపు హాజరు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పని ప్రదేశంలో కార్మికులు లేకుండానే డిజిటల్ ఫొటోలు అప్లోడ్ చేసి హాజరు నమోదు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా, వార్తలు వచ్చినా అధికారుల చర్యలు నోటీసులకే పరిమితమవుతున్నాయని విమర్శిస్తున్నారు. ఇటీవల బేతంపూడి స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలో నకిలీ హాజరు నమోదుపై గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జమలతండ గ్రామపంచాయతీలోనూ ఇదే తరహా ఆరోపణలు రావడంతో పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఏపీవో వివరణ: జమలతండ గ్రామంలో డిజిటల్ ఫొటోల ద్వారా హాజరు నమోదైన విషయం తమ దృష్టికి వచ్చిందని, వెంటనే సంబంధిత మేట్‌ను తొలగించి ఫీల్డ్ అసిస్టెంట్‌కు నోటీసులు జారీ చేసినట్లు మండల ఏపీవో తెలిపారు.

# లెక్కలు తప్పా.. చర్చకు సిద్ధమా?: కేటీఆర్‌కు మంత్రి జూపల్లి సవాల్



మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులకుప్పగా మార్చారని, కేటీఆర్ ప్రజలను మభ్య పెట్టడం ఇకనైనా మానుకోవాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని, తాను చెప్పిన లెక్కలు అబద్ధాలని తేలితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఆయన సవాల్ విసిరారు. బుధవారం సీఎల్పీ మీడియా సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, రాజేష్ రెడ్డిలతో కలిసి మంత్రి జూపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కు వస్తానని, తాను చెప్పిన లెక్కలు తప్పని నిరూపిస్తే స్పీకర్ కు రాజీనామా లేఖ ఇస్తా, చర్చకు సిద్ధమా? అని కేటీఆర్ కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ గొప్ప పాలన చేసి ఉంటే ప్రజలు మిమ్మల్ని ఎందుకు గద్దె దింపారు? గతంలో వారి ఆస్తులు ఎట్లా ఉండే? ఇప్పుడు వారి ఆస్తులు ఎట్లా ఉన్నాయో అందరికీ తెలుసని జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. రాష్ట్ర ఖజానాకు చిల్లు పెట్టారు, తెలంగాణ సొమ్ముతో జల్సాలు చేశారని, తమరు చేసిన తప్పులకు మిమ్మల్ని గద్దె దించిన ప్రజలని తప్పు పడతారా? అని మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.
గారడీ మాటలతో ప్రజలను బురిడీ కొట్టించాలని చూస్తే ప్రజలు నమ్మరని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఒకసారి రూ. 20,157 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని, మీరు రుణమాఫీకి నాలుగేండ్ల సమయం తీసుకున్నారని మంత్రి జూపల్లి విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతుబంధు డబ్బుల కోసం ఔటర్ రింగ్ రోడ్డును లీజుకి ఇచ్చిన ఘనత మీదని, కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి, 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆయన మండిపడ్డారు. కూట్లో రాయి ఎత్తలేనోడు ఏట్లో రాయి ఎత్తుతానన్నట్లుగా బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు.
తెలంగాణ ఉద్యమ పవిత్రకు, కేసీఆర్ పాలనకు పొంతన లేదని, ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన జరగలేదని జూపల్లి కృష్ణారావు ఫైర్ అన్నారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, తెలంగాణ సొమ్మును కాంట్రాక్టర్లకు దోచి పెట్టారని, అసెంబ్లీ సాక్షిగా నిలదీస్తే హరీశ్ రావు ఎందుకు సమాధానం చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. ఎయిర్పోర్ట్, రింగు రోడ్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్స్ సిటీ, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ స్థాపన ఇవన్నీ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగినవే కదా?. ప్రగతి భవన్, సచివాలయం నిర్మించి, సీఎం క్యాంపు కార్యాలయాన్ని రూ. 200 కోట్ల ఖర్చు చేశారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి జూపల్లి మండిపడ్డారు. ఆధారరహిత మాటలు మాట్లాడడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తాం



పేదలకు ఇళ్ల స్థలాలు అందించే వరకు భూ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సీపీఐ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ తదితర వామపక్ష పార్టీలు భారీ పికెటింగ్ నిర్వహించాయి. ఉదయం నుంచే కలెక్టరేట్ వద్దకు చేరుకున్న నాయకులు, కార్యకర్తలు అధికారుల రాకను అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పికెటింగ్ కారణంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందే వరకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గబోమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, భూకబ్జాదారుల నుంచి రక్షించి, వాటిని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు వామపక్షాలు భూ పోరాటాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. పేదల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ, నిరుపేదలపై జరుగుతున్న చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పికెటింగ్ కొనసాగుతుండగా సుబేదారి పోలీసులు జోక్యం చేసుకుని తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో పాటు వామపక్ష నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకుల అరెస్టును అడ్డుకునేందుకు కార్యకర్తలు ప్రయత్నించడంతో పోలీసులు, వామపక్ష కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుని కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. హంసారెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డెర కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు, జూలై 1, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వడ్డెర కాలనీలో నెలకొన్న సమస్యలను అతి త్వరలో పరిష్కరించడం జరుగుతుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం స్థానిక మున్సిపల్ చైర్మన్ సుమలత, కమిషనర్ వెంకట కిషన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీ ప్రజలతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, ఇంటి నంబర్ల అంశంలో ఇబ్బందులు ఎదుర్కొంటామని వారు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ తరఫున ప్రత్యేక నిధులు కేటాయించి అతి త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. కాలనీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. కాలనీలో నూతనంగా నిర్మించిన మునీశ్వర ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆరవ వార్డు పరిధిలోని ఎస్వి హోమ్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఆంజనేయులు, వెంకటేష్, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, గద్దె రాజు, నవీన్ రెడ్డి, లత, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, బాబా, బండ రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైంగిక దాడి, బ్లాక్‌మెయిల్ కేసులో నిందితుడికి 3 ఏళ్ల జైలు

**జగిత్యాల, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో 2021లో నమోదైన మహిళపై లైంగిక దాడి, బ్లాక్‌మెయిల్ కేసులో నిందితుడు షేక్ ముజీబ్ అహ్మద్ (50)కు జగిత్యాల 1వ అదనపు జిల్లా ఒ సెషన్స్ న్యాయస్థానం 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే బాధితురాలికి రూ.4 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.వివాహం చేసుకుంటానని నమ్మించి మహిళపై లైంగిక దాడికి పాల్పడడంతో పాటు డబ్బు, బంగారు నగలు తీసుకుని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేసినట్లు విచారణలో రుజువైంది. సమగ్ర దర్యాప్తు, సాక్ష్యాధారాల ఆధారంగా నిందితుడికి శిక్ష పడింది ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

## కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి: మెట్టు శ్రీధర్

**పటాన్‌చెరు, జూలై 1 (తెలంగాణ వాణి రిపోర్టర్):**



కొత్తగా అర్హత పొందిన లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఎన్నికల హామీలు, ప్రజా పాలన కార్యక్రమం, బడ్జెట్‌లో కొత్త పింఛన్ల మంజూరును ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదని ఆయన విమర్శించారు. మండల, మున్సిపల్ కార్యాలయాల్లో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాబోయే మంత్రివర్గ సమావేశంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి కొత్త పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసిన కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా



**ఎల్లారెడ్డి, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: ఇటీవల మృతి చెందిన 8వ వార్డు నివాసి దర్జీ పోశెట్టి కుటుంబానికి స్థానిక కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా బుధవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మృతుల కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.10 వేల సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న సిద్ధి శ్రీధర్ గుప్తాను స్థానికులు అభినందించారు.

## వారులో ఎస్ఐఆర్ ఫారం అందజేసిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



**ఎల్లారెడ్డి జులై 01 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 10 వార్డులో ఎస్ ఐ ఆర్ ఫారం ను బుధవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఓటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాజమణి మరియు ఇతరులు పాల్గొన్నారు

## పౌష్టిక అల్పాహార పథకం అమలుకు ఏర్పాట్లు వేగవంతం

**ఎల్లారెడ్డి, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



రాష్ట్ర ప్రభుత్వం 2026--27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న పౌష్టిక అల్పాహార పథకానికి సంబంధించి నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఏఎంసీ గోదాంను కిచెన్‌గా వినియోగించే అవకాశాలను ఆర్డీవో రవీందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ బుధవారం పరిశీలించారు.గోదాంలో ఉన్న స్థలం, మౌలిక సదుపాయాలను పరిశీలించిన అనంతరం పథకం అమలుకు ఇది అనుకూలంగా ఉందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగంగా చేపడుతున్నట్లు తెలిపారు.

# ఐటీ టవర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి : జులై 1, వనపర్తి బ్యూరో**
వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక ఇంటిగ్రేటెడ్ టవర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.వనపర్తి జిల్లాను సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు.ఈ ఐటీ టవర్ నిర్మాణం ద్వారా జిల్లా యువతకు స్థానికంగానే ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, యువత తమ స్వస్థలం లోనే ఉద్యోగాలు పొందే అవకాశం కలుగుతుంద న్నారు.సాఫ్ట్‌వేర్ కంపెనీలు, స్టార్టప్ సంస్థలు వనపర్తికి రావడానికి ఈ టవర్ కీలక



వేదికగా మారనుందని పేర్కొన్నారు.అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడనున్న ఈ ఐటీ టవర్ ద్వారా డిజిటల్ సేవలు మరింత విస్తరించడంతో పాటు కొత్త పెట్టుబడులు జిల్లాకు ఆకర్షితమవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వనపర్తిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు.ఐటి టవర్ నిర్మాణానికి 22 కోట్ల రూపాయలను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబుకి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బ్రహ్మచారి, బి కృష్ణ, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం సమయపాలనతో బస్సులు నడపాలి: యూఎస్ఎఫ్ఐ

**అచ్చంపేట, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను సమయపాలనతో నడపడమే కాకుండా పరిసర గ్రామాలకు తగిన బస్సు సౌకర్యం కల్పించాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యూఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం అచ్చంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు ఎండీ సయ్యద్ మాట్లాడుతూ, విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకునేలా నిర్ణీత వేళల్లో బస్సులు నడపాలని కోరారు. అలాగే పరిసర గ్రామాలకు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ విద్యార్థుల సమస్యలను పరిశీలించి, సమయపాలనతో బస్సులు నడిచేలా చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు రాజు, అంజి, గణేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో.. ప్రభుత్వ భూమికి రక్షణ కరువు

### భూమిని స్వాధీనం చేసుకోవాలని.. సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య ఫిర్యాదు.

**బాలానగర్ జులై 01(తెలంగాణ వాణి ప్రతినిధి )**
బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 102, 105లో ఉన్న ప్రభుత్వ భూమిని వెంచర్ యాజమాన్యం కబ్జా చేసిందంటు సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని మున్సిపల్, రెవెన్యూ శాఖ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం.. ప్రభుత్వ భూమికి ఆనుకుని ఏర్పాటు చేసిన వెంచర్ నిర్మాణ సమయంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వెంచర్‌లో కలిపినట్లు ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు




స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత వెంచర్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోస్గి వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలన్నారు.

## వీబీజీ రాంజీ బిల్లును రద్దు చేయాలి: తాడూరి రవీందర్



**కొమురవెల్లి, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రాంజీ బిల్లును వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు.బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ వర్మకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త చట్టం కూలీల ఉపాధి హక్కును దెబ్బతీస్తోందని, ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధులు తగ్గించడం వల్ల గ్రామీణ పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. కూలీల ప్రయోజనాలను కాపాడేలా కొత్త బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లంపల్లి సాయిలు తాడూరి మల్లేశం సార్ల యాదయ్య మ్యకల మల్లేశంలింగంపల్లి మల్లయ్యా తాడూరి నరేష్ పాకనాటి బాలు ఆరుట్ల దయానంద్ పుట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జూలై 1: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బుధవారం రోజునసమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలు అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, రెవిన్యూ పాలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని . పట్టాదారు పాస్ పుస్తకాలు, నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారిగా భూ వివరాల ధృవీకరణ తదితర నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వ అవసరాలకు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణలో నిబంధనలు పాటిస్తూ



ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ పత్రాలు ఆధారంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత: మసూర్ నాగరాజ్

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూలై 1 (తెలంగాణ వాణి విలేకరి):**
కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా పాల్గొనాలని స్థానిక నాయకుడు మసూర్ నాగరాజ్ కోరారు.కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ ఏ-బ్లాక్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బీఎల్ఓలు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి తిరిగి అందజేయాలని సూచించారు. నకిలీ, ద్వంద్వ ఓట్ల తొలగింపునకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో సయ్యద్ హర్షద్, షేక్ ఇమామ్, సయ్యద్ ఉస్మాన్, మహమ్మద్ రషీద్, మహమ్మద్ జలీల్, స్థానిక నాయకులు, బస్తీవాసులు పాల్గొన్నారు.



## జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

### జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల: జులై 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని జూలై 1 నుంచి జూలై 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఈ మేరకు పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ విషయంలో ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని జగిత్యాల జిల్లా. ఎస్పీ అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా బీఎల్ఓలకు అందజేయాలి: ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

**వనపర్తి, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా బీఎల్ఓలు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి తిరిగి అందజేయాలని, లేనిపక్షంలో కొత్త ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాకపోవచ్చని వనపర్తి ఆర్డీఓ డి. సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఓటు హక్కు వినియోగించుకున్న వారితో సహా అందరూ ఫారాలను నింపి బీఎల్ఓలకు ఇవ్వాలని సూచించారు. వనపర్తి జిల్లాలో మొత్తం 2,75,570 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 2,36 ,060 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. జూలై 31 నాటికి ముసాయిదా ఓటరు జాబితా, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. 18 ఏళ్లు పూర్తిచేసుకున్న యువత ఫారం-6, మార్పులు, చేర్పుల కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు





**చౌటుప్పల్, జూలై 1(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
సమాజంలో డాక్టర్లకు దేవునితో సమానమైన స్థానం ఉందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు, సిబ్బందికి పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ, ఇతర అత్యవసర సమయాల్లోనూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యులు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి హను బాయ్, కో ఆప్షన్ నెంబర్ బాబా షరీఫ్, డిసిసి కార్యదర్శి చింతల సాయిలు, యువజన కాంగ్రెస్ నాయకులు సుర్కంటి బాలకృష్ణ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలి: వీరమళ్ల కార్తీక్ గౌడ్

**చౌటుప్పల్, జూలై 1 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**



ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పాత విధానంలో కొనసాగించి, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న కాలేజీల బంద్‌ను చౌటుప్పల్‌లో విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ల కార్తీక్ గౌడ్ కోరారు. విద్యార్థుల ఉన్నత విద్యను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులు బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: జీవన్ రెడ్డి

**జగిత్యాల, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, విద్యార్థులు ముందుగా ఫీజులు చెల్లించి తర్వాత రీయింబర్స్‌మెంట్ పొందే విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ప్రస్తుత విధానం వల్ల పేద, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశాలలు ఫీజుల కోసం ఒత్తిడి చేయడంతో వారి ఉన్నత విద్యకు ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే బకాయిలు విడుదల చేసి, గతంలో అమలైన విధానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు.

## ప్రజల గడపకే సంక్షేమం...

### ప్రతి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..!



**వీణవంక, జులై 1, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజాసేవలో ముందుంటున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , వీణవంక మండలంలోని లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి ఇంటి వద్దకే అందజేస్తూ, బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధైర్యం చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ప్రజల అవసరాలకు వెంటనే స్పందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను నేరుగా ప్రజల గడపకు చేర్చడంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.

## కళాశాలల బంద్ పిలుపు విజయవంతం చేయండి

**మందమర్రి జులై 01 (తెలంగాణ వాణి విలేకరి)**



ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని పూర్తిగా అమ లు చేయాలని, బకాయి లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 2వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా తలపె ట్టిన కాలేజీల బంద్ పిలుపును విజయవం తం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా బాద్యులు, నియో జకవర్గ, మండలాల భాద్యులు బిసీ జేఏసి ఇచ్చిన పిలుపు మేరకు బంద్ పిలుపులో పాల్గొ నాలని కోరారు. పాత పద్ధతి లోనే ఫీజు రియం బర్స్మెంట్ పథకాన్ని అమలు చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఉన్నబకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల చదువుల పై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఇంటర్, డిగ్రీ, పిజీ, ఇంజనీ రింగ్ ఇతర వృత్తి విద్య కాలేజీలు బంద్ నిర్వ హించాలని కోరారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు జారీ

### డీపీఆర్వో వంగరి శ్రీధర్

### అక్రిడేషన్ కార్డుల జారీపై దుష్ప్రచారం, ఫేక్ వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు

### జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం



**జగిత్యాల: జులై 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ప్రభుత్వ నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్, జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్ తెలిపారు. బుధవారం జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు రీ-అప్లై చేసేవారు మరియు కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు జూలై 5వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. జూలై 5వ తేదీలోపు అందిన దరఖాస్తులను పరిశీలించి త్వరలో జరగనున్న మూడో కమిటీ సమావేశంలో ఆమోదించి, 2026-28 సంవత్సరాల కాలానికి నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే, 2022-24 సంవత్సరాలకు జారీ చేసిన అక్రిడేషన్ కార్డుల గడువును 2026 జూలై 22 వరకు పొడిగిస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అక్రిడేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో కొందరు వ్యక్తులు తప్పుడు సమాచారం, ఫేక్ వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఇకపై ఎవరైనా దుష్ప్రచారం లేదా అసత్య వార్తల ప్రచారానికి పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీపీఆర్వో వంగరి శ్రీధర్ హెచ్చరించారు.

# మేడిగడ్డ నీటిని తరలించ కపోవడం దుర్మార్గం : హరీశ్‌రావు

### కేసులకు భయపడేది లేదు : గంగుల కమలాకర్

**కరీంనగర్:జులై 01 (తెలంగాణ వాణి ప్రతినిది)**
కరీంనగర్ బారసా నియోజ కవర్గ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా నేతలు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. జిల్లా కేంద్రంలోని కొండా సత్యలక్ష్మి వేదికగా జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో క్షేత్రస్థాయి కార్యక ర్తలకు దిశానిర్దేశం చేశారు.

**ప్రభుత్వ వైఫల్యాలపై హరీశ్‌రావు గర్జన**
కరీంనగర్‌తో పార్టీకి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భం గా హరీశ్‌రావు గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ కీలక పాత్ర పోషిం చింది. కేసీఆర్ ఎంపీ కీ రెండు సార్లు రాజీనామా చేసి గెలు పొందిన గడ్డ ఇది. అటువంటి చోట కాంగ్రెస్ ప్రభుత్వం వైఫ ల్యం చెందింది అని ఆయన ధ్వజమెత్తారు. మేడిగడ్డ నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నా, రేవంత్ ప్రభుత్వం బురద రాజకీ యాల కోసం నీటిని నిలిపివే సిందన్నారు. కేసీఆర్ దూర దృష్టితో కాళేశ్వరాన్ని నిర్మించి నీళ్లు ఇచ్చారు. ఇప్పుడు ఆ నీటి కష్టాలను చూస్తున్నాం అన్నారు. రైతులకు ఏమీ చేయని మీరు, కేసీఆర్‌పై నోరు పారేసుకోవడం సరికాదు అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.

**కేసులకు భయపడను గంగుల**
మాజీ మంత్రి గంగుల కమ లాకర్ తన ప్రసంగంలో కార్యకర్తలకు భరోసా కల్పిం చారు. నన్ను నాలుగుసార్లు గెలిపించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తు న్నాను వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడింద న్నారు. పట్టపగలు నా క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు కానీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించిన మా పై క్రిమినల్ కేసులు నమోదు చేసారని ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టి న భయపడేది లేదన్నారు. కేసులకు ఎవరూ భయపడ కండి. మన ప్రభుత్వం అధికా రంలోకి రాగానే పెన్ను పోటు తో ఈ అక్రమ కేసులను ఎత్తివేస్తాం అని స్పష్టం చేశారు. ?బిఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై హరీశ్‌రావు కీలక సూచనలు చేశారు. ప్రతి 20 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ ప్రక్రియలో బిఎల్‌ఏలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఓట్లు గల్లంతు కాకుండా క్షేత్రస్థాయిలో నిఘా వేయాలని ఆదేశించారు. పశ్చిమ బెంగాల్ ఉదంతా లను ఉదహరిస్తూ, నిర్లక్ష్యం వహిస్తే మన ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్, మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, తుల ఉమ, పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సర్దార్ రవీందర్ సింగ్, చల్ల హరి శంకర్ తదితర ముఖ్య నేతలు, స్థానిక ప్రజా ప్రతి నిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

**ప్రారంభోత్సవంలో హుస్నాబాద్ ఏసీపీ ఎస్ సదానందం**

**హుస్నాబాద్ రూరల్ జూలై 1(తెలంగాణ వాణి )**
శాంతిభద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలు 'మూడో కన్ను'లా పనిచేస్తాయని, నేరాల నియంత్రణకు, నిందితులను త్వరితగతిన పట్టుకోవడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం పేర్కొన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన "సిద్దిపేట సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మండల పరిధిలోని మూడు గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 36 సీసీ కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇందులో భాగంగా గాంధీనగర్ గ్రామంలో 16 సోలార్ సీసీ కెమెరాలు, మాలపల్లిలో 10 సోలార్ కెమెరాలతో పాటు మడద గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సాధారణ సీసీ కెమెరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా సిఐ కొంద్రు శ్రీను మాట్లాడుతూ... 'సురక్ష నేత్ర' కార్యక్రమం ద్వారా గ్రామాలు, కాలనీలు, ప్రధాన కూడళ్లలో నిరంతర పోలీస్ నిఘా కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనుమానాస్పద



వ్యక్తులు, కొత్త వారి కదలికలపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే 'డయల్ 100'కు సమాచారం అందించాలని సూచించారు. తమ పరిసరాల రక్షణ కోసం ప్రజలంతా బాధ్యతగా ముందుకు వచ్చి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నిఘా నేత్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ పి. లక్ష్మారెడ్డిలతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రతిభావంతులైన విద్యార్థులకు సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు

**రాజాపేట జూలై: 01(తెలంగాణ వాణి విలేకరి)**
మండల కేంద్రంలోని చల్లూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు సెంట్రల్ బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం కోసం అవగాహన కార్యక్రమం క్విజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమ గాని రూప ంలో బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ రెడ్డి హై స్కూల్ ప్రిన్సిపాల్ వసంత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రియాంక విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా వ్యవహరించాలి: మంత్రి గడ్డం వివేక్



**పటాన్‌చెరు, జూలై 1 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకుండా బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) అప్రమత్తంగా పనిచేయాలని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. రామచంద్రాపురంలోని బాలాజీ గార్డెన్స్‌లో పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఫారం-6, 7, 8లను సక్రమంగా వినియోగించి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా పనిచేయాలని బీఎల్‌ఏలకు సూచించారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఓటు హక్కు పరిరక్షణలో పార్టీ శ్రేణులు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

## కరెంటు కాటుకు కూలి బలి

### నిర్మాణంలో ఉన్న భవనంపై పని చేస్తుండగా విషాదం

### రెండు అంతస్తులపై నుంచి కిందపడి వ్యక్తి మృతి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**కుషాయిగూడ, జూలై 1 (తెలంగాణ వాణి):**



కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కైలాసగిరి కూడలి వద్ద నిర్మాణంలో ఉన్న భవనంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. పని చేస్తున్న కూలీ ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై రెండు అంతస్తులపై నుంచి కిందపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన రణస్థల కృష్ణారావు (40) సుమారు 20 ఏళ్ల క్రితం జీవనోపాధి కోసం కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు వచ్చి, ప్రస్తుతం మల్లాపూర్ శాంతినగర్‌లో నివాసముంటూ భవన నిర్మాణ పనులు చేస్తున్నాడు. బుధవారం నిర్మాణంలో ఉన్న భవనానికి గోవా తాడులు కడుతున్న సమయంలో తడి కర్ర ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో కరెంటు షాక్‌కు గురయ్యాడు. దీంతో రెండో అంతస్తు నుంచి కింద పడగా, తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో కలిసి పనిచేస్తున్న మరో ఇద్దరు ప్రమాదాన్ని గమనించి పక్కనున్న భవనంపైకి దూకడంతో సురక్షితంగా బయటపడ్డారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## నూతన మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**హుస్నాబాద్ జూలై 01 (తెలంగాణ వాణి ఆర్ సి)**
అక్కన్నపేట మండలం జనగాం గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధి కోసం నిర్మించనున్న మహిళా భవనానికి ఘనంగా భూమిపూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని హుస్నాబాద్ డివిజన్ ఆత్మ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ సహకార సంఘం వైస్ చైర్మన్ ఎగ్గడి ఐలయ్య పరిశీలించారు.
ఈ సందర్భంగా జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మహిళా భవనం నిర్మాణంతో మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి అర్హుడైన ఓటరు సద్వి నియోగం చేసుకుని, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసు కోవాలని సూచించారు. ఎగ్గడిఐలయ్యమాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన వ్యక్తి తన పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.



ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. మహిళా భవనం గ్రామ మహిళల సాధికారతకు కేంద్రంగా మారాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లపు పరశు రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతి నిధులు, అధికా రులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృత్రిమ మేధతో కొత్త పుంతలు తొక్కుతున్న వైద్యం

**మందమర్రి జులై 01 (తెలంగాణ వాణి విలేకరి)**
వైద్య శాస్త్రానికి కృత్రిమ మేధ తోడవడంతో మాన వారోగ్య రంగంలో వైద్యం లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, వస్తున్నాయ ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధా కృష్ణ అన్నారు. బుధ వారం డాక్టర్స్ డే పురస్క రించుకుని కేకే 1 డిస్పెన్స రీ లో జరిగిన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. వైద్య శాస్త్రం శాఖోప శాఖలుగా విస్తరిస్తోందని, గతంలో లొంగని రోగాలు సైతం లొంగివస్తున్నాయని ఆ న్నారు. ఏ.ఐ.ఎంత విశ్లేషించినా చివరకు డాక్టర్ ను సంప్రదించమనే చెప్తుందని, అదే సమాజం లో డాక్టర్ కు ఉన్న ప్రాధా న్యత అని అన్నారు. సింగరేణిలో ఆబ్సెంటిజం చేసే కార్మికులను డాక్టర్లు కౌన్సిలింగ్ చేసి రెగ్యులర్ గా విధులు నిర్వహించేలా ప్రయత్నించాలనిఅన్నారుసింగరేణి యాజమాన్యం కార్మికుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తుం దని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది ఓపికతో కార్మికు లకు వైద్య సేవలు అందిం చాలని కోరారు. ఈ సంద ర్భంగా సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ జారీ



చేసిన ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని డాక్టర్ పాక శ్రీజ కు జీ.ఎం రాధాకృష్ణ అందజేశారు. అదే విధంగా కేకే డిస్పెన్సరీలో స్టాఫ్ నర్స్(కాంట్రాక్టు) గా పనిచేసిన నక్క సుష్మ ములుగు ప్రభుత్వాసు పత్రిలో స్టాఫ్ నర్స్ గా సెలెక్ట్ అయింది. ఈ సంద ర్భంగా ఆమెను జీ.ఎం., అతిథులతో పాటు, ఆసు పత్రి సిబ్బంది సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ డి కిరణ్, ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర ద్ర సత్యనారా యణ, మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ నాగేశ్వర్ రావు, మెడికల్ అధికారి డాక్టర్ హుస్సేన్ ఖాన్ అర్ఫాత్ పాల్గొన్నారు.

## ఏఐఐఈఏ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**హుస్నాబాద్, జూలై 1 (తెలంగాణ వాణి ఆర్సి):**



ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ ఎల్ఐసీ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు ఎస్. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కులు, ప్రభుత్వ రంగ భీమా సంస్థల పరిరక్షణ కోసం ఏఐఐఈఏ 76 ఏళ్లుగా నిరంతరం పోరాడుతోందని అన్నారు. సంస్థ ఆశయాలను కొనసాగిస్తూ ఉద్యోగుల హక్కులు, ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ టి. వెంకటరమణ, బీఎం అనిల్ కుమార్, యూనియన్ నాయకులు వెంకటరాజం, నాగరాజు, కిషన్, అన్వేష్, శ్రీకాంత్, అవంతి, డీవో వీరన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పరిపాలన అధికారికి టీఎన్జీవో ఘన సన్మానం



**మంచిర్యాల, జూలై 01 (తెలంగాణ వాణి):**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రావు దేశ్ పాండే ని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రజలకు చేరువగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని కోరుతూ టీఎన్జీవో నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, కోశాధికారి సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి సునీత ప్రభు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, సెక్రటరీ అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు యూసుఫ్, మల్లేష్, ప్రజ్ఞ, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ అవినీతిపై విచారణ జరపాలి: బీజేపీ నేతలు



**మంచిర్యాల, జూలై 01 (తెలంగాణ వాణి):**
మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి, నిధుల దుర్వినియోగంపై తక్షణమే విచారణ చేపట్టాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. మున్సిపల్ సమావేశంలో సమస్యలపై ప్రశ్నించిన బీజేపీ కార్పొరేటర్లను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, వారిపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ డీసీపీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు నిరసన చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మంచిర్యాల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ నిధులే కీలకమని, కార్పొరేషన్‌లో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌తో పాటు కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం

### -టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్కారం



**మంచిర్యాల, జూలై 01 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ సేవల్లో దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది. రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులకు గౌరవం ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో 39 సంవత్సరాల సేవల అనంతరం పదవీ విరమణ పొందిన తహసీల్దార్ పిన్న రాజేశ్వర్, 40 సంవత్సరాలు సేవలందించిన తహసీల్దార్ పుప్పాల హనుమంతరావు దంపతులను సత్కరించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖలో నాలుగు దశాబ్దాల పాటు సేవలందించిన ఎంపీడీఓ ఎంఏ. హై ని కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, క్రమశిక్షణతో ప్రజాసేవ చేసిన అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఉద్యోగులకు మార్గదర్శకులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, సన్మానిత అధికారులు ఉద్యోగులకు ఎల్లప్పుడూ సహకరిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా నాయకులు, యూనిట్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**మందమర్రి, జూలై 1 (తెలంగాణ వాణి విలేకరి):**



మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా జి. చందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. సలామొద్దీన్, కోశాధికారిగా సకినాల శంకర్ ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు జి. చందర్ పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా బావండ్ల శ్రీనివాస్, సలహాదారుగా రహమత్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కడారి శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా కుర్సోతు సంపత్, కోఆర్డినేటర్‌గా విత్తనాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా పిల్లి రవి, కార్యవర్గ సభ్యుడిగా దుద్దే తిరుపతిని నియమించారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# పానీపూరి ఘటన మరువకముందే మరో ఫుడ్ సేఫ్టీ వివాదం

- స్వీట్ హౌస్‌లో కొనుగోలు చేసిన తినుబండారాల ప్యాకెట్‌లో బల్లి కలకలం....
- బాలాజీ స్వీట్ హౌస్‌పై కేసు నమోదు
- తయారీ కేంద్రం,దుకాణాన్ని తాత్కాలికంగా మూసివేసిన అధికారులు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరుపై ప్రజల తీవ్ర ఆగ్రహం





**రాజన్న సిరిసిల్ల జిల్లా,జూలై 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పానీపూరి ఘటన మరువకముందే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మరో ఆహార భద్రతా వివాదం వెలుగుచూసింది. పట్టణంలోని ప్రముఖ బాలాజీ స్వీట్ హౌస్‌లో కొనుగోలు చేసిన తినుబండారాల ప్యాకెట్‌లో చనిపోయిన బల్లి కనిపించడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే పట్టణానికి చెందిన గొడుగు అరుణ్ చందు అనే వినియోగదారుడు తన పిల్లల కోసం బాలాజీ స్వీట్ హౌస్‌లో మిక్చర్ ప్యాకెట్ తినుబండారాలు కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి ప్యాకెట్ తెరిచి చూడగా అందులో చనిపోయిన బల్లి కనిపించడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. వెంటనే దుకాణానికి వెళ్లి నిర్వాహకులను ప్రశ్నించగా, వారు బాధ్యతాయుతంగా స్పందించకుండా దురుసుగా ప్రవర్తించారని, "ఇంకో కిలో ఎక్కువ తీసుకుపో" అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారని బాధితుడు ఆరోపించాడు. ఈ ఘటనపై బాధితుడు సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్వయంగా దుకాణాన్ని పరిశీలించి ప్రాథమిక విచారణ నిర్వహించారు. ఫిర్యాదు ఆధారంగా బాలాజీ స్వీట్ హౌస్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఘటన తీవ్రత దృష్ట్యా ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా బాలాజీ స్వీట్ హౌస్‌తో పాటు దాని అనుబంధ తయారీ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత, ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన అనంతరం దుకాణంతో పాటు తయారీ కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా ఇటీవలే జిల్లాలో జరిగిన పానీపూరి ఘటనతో ప్రజల్లో ఇప్పటికే ఆందోళన నెలకొన్న నేపథ్యంలో, వరుసగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడంతో ఆహార భద్రతా వ్యవస్థపై, అధికారుల నిర్లక్ష్యంపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, స్వీట్ షాపులు, ఇతర ఆహార విక్రయ కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

## వైద్యుల దినోత్సవం సందర్భంగా డా. కంచర్ల వెంకటేష్‌కు సన్మానం

**టేకులపల్లి, జూలై 1 (తెలంగాణ వాణి):**




జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ భద్రాద్రి కొత్తగూడెం మిలీనియం, లయన్స్ క్లబ్ టేకులపల్లి ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డా. కంచర్ల వెంకటేష్‌ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజారోగ్య పరిరక్షణలో అందిస్తున్న సేవలను క్లబ్ ప్రతినిధులు కొనియాడారు. అనంతరం డా. వెంకటేష్ వైద్య సిబ్బందితో కలిసి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ధోతి బాబురావు,కార్యదర్శి పగడాల నాగేశ్వరరావు,కోశాధికారి బిట్టు గోవర్ధన్ రావు,జేబీ వెహవాన్,ఆర్.శాంతయ్య,జి.రాజయ్య,బొక్క శ్రీనివాసరావు,మండల నాగేశ్వరరావు,టేకులపల్లి లయన్స్ క్లబ్ సభ్యులు సత్యనారాయణ,కేదారేశ్వరరావు, బోడ పుణ్య నాయక్,బ్రహ్మాచారి,కేసా వేణుగోపాల్,తోటకూరి సందీప్,ఆరోగ్య విస్తరణ అధికారి పున్నమయ్య,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ,ల్యాబ్ టెక్నీషియన్ రమేష్,సూపర్వైజర్ దనసరి రాంబాబు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు,ఆయుర్వేద వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

**తిమ్మాపూర్ జులై 01 (తెలంగాణ వాణి)**



పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను బుధవారం అధికారులతో పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులను చిన్న చిన్న భాగా లుగా విభజించి సకాలంలో పూర్తి చేయిస్తూ నివేదిక సమర్పించాలన్నారు. నాణ్యత పాటిస్తూ గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మాణ పరిసరాలను కలియ తిరుగుతూ సంబంధిత శాఖ అధికారులకు పలు సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో షర్మిల, టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.4.74 కోట్ల విలువైన 948 కిలోల గంజాయి దహనం

**కొత్తగూడెం, జూలై 1 (తెలంగాణ వాణి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఏడు కేసుల్లో స్వాధీనం చేసుకున్న 948.478 కిలోల గంజాయిని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో తల్లాడ మండలం గోపాలపేటలోని ఎం/ఎస్ ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో దహనం చేశారు. నిర్వీర్యం చేసిన గంజాయి విలువ సుమారు రూ.4.74 కోట్లు ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల సహకారం కీలకమని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు ఆదినారాయణ, అరుణ్ కుమార్‌తో పాటు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూలై 1 (తెలంగాణ వాణి):**
ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ డాక్టర్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలోని జాకీర్ హుసేన్ కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బి.సి. రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జొన్నలగడ్డ అనూరాధ, డాక్టర్ ఎ.వి.ఎస్. సురేష్ మాట్లాడుతూ సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలను గుర్తించి గౌరవించడమే జాతీయ వైద్యుల దినోత్సవం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తీనందన్ రెడ్డి, డాక్టర్ రవీంద్ర కుమార్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విబిజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి: మచ్చా వెంకటేశ్వర్లు

**సుజాతనగర్, జూలై 2 (తెలంగాణ వాణి):**




వి.బి.జీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని పాత అంజనాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ, కొత్త చట్టం కార్మికులకు అన్యాయం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పేదల ఉపాధిని దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఉపాధి కూలీల ప్రయోజనాలను కాపాడేలా పాత ఉపాధి హామీ చట్టాన్నే కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి జిల్లా నాయకులు వీర్ల రమేష్,జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సోలం నాగరతమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మైనేని వెంకటేశ్వరరావు, బక్కమ్మ, నాగమణి, సావిత్రి, ఉప్పెర్ల ప్రశాంత్,చిమట వెంకటేష్, నల్లగొర్ల రమేష్,మారుతి, గోపాలరావు,ఏర్పుల వీరబాబు, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.



## దివిస్ సౌజన్యంతో ఆర్వో వాటర్ ప్లాంట్లు ప్రారంభం

**చౌటుప్పల్,జులై 01 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 10వ, 13వ, వార్డుల్లో దివిస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్లను బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్‌కుమార్, కౌన్సిలర్లు దేప రమ్య రాజు, బత్తుల వాణి విప్లవ్, పాక చిరంజీవి, కో ఆప్షన్ మెంబెర్స్ పస్తం గంగరాములు, దివిస్ సంస్థ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, నాయకులు చింతల సాయిలు, ఊడుగు రమేష్ గౌడ్, పార్టీ కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో ముమ్మరంగా ఎస్ఐఆర్ ప్రక్రియ



**టేకులపల్లి, జూలై 1 (తెలంగాణ వాణి):**
మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తహసీల్దార్ వీరభద్రం తెలిపారు. బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 45 పోలింగ్ కేంద్రాలు, 42,558 మంది ఓటర్లు ఉన్నారని, ఇప్పటివరకు 36,298 మందికి (85.29 శాతం) ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే పంపిణీ పూర్తిచేస్తామని చెప్పారు. 18 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటరు నమోదుకు ఫారం-6, మృతి చెందిన లేదా అనర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపునకు ఫారం-7 వినియోగించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరిగేలా రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణానికి కోరం సురేందర్-ఉమా దంపతుల విరాళం



**టేకులపల్లి, జూలై 1 (తెలంగాణ వాణి):**
కోయగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గంగాపురం, లచ్చగూడెం గ్రామాల్లో నిర్మిస్తున్న ఆలయాలకు కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్--ఉమా దంపతులు ఆర్థిక సహాయం అందజేశారు.
గంగాపురం ఆలయ నిర్మాణానికి రూ.15 వేల, లచ్చగూడెంలోని ముత్యాలమ్మ ఆలయ నిర్మాణ కమిటీకి రూ.10 వేల విరాళం అందించారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వారి సహకారం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్రబోస్, లచ్చగూడెం సర్పంచ్ అడళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తడ్కల్ ఆరోగ్య ఉపకేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవం



**సంగారెడ్డి, కంగ్టి, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని తడ్కల్ ఆరోగ్య ఉపకేంద్రంలో బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వైద్యాధికారిణి డాక్టర్ బి. నాగమణి ముఖ్య అతిథిగా హాజరుకాగా, సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ దర్జీ రమేష్ ఆధ్వర్యంలో వైద్యులకు శాలువాలు కప్పి సన్మానించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. నాగమణి మాట్లాడుతూ, వైద్యుల సేవలను గుర్తిస్తూ ప్రతి ఏడాది జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు ప్రత్యక్ష దైవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రోహన్ పాటిల్, హెల్త్ అసిస్టెంట్ సమీర్, ఉపసర్పంచ్ భగవాన్, పెద్ద మల్లారెడ్డి, ముల్తాని బాబు సబ్, ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**నిర్మల్ - భైంసా: జూన్ 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయడంతో భైంసా పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు కమలా జిన్నింగ్ ఫ్యాక్టరీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టారని నాయకులు పేర్కొన్నారు.రైతు సంక్షేమానికి కట్టుబడి రైతు భరోసా నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి జూపల్లి కృష్ణారావు,ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే,ముధోల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ షఫీ, లోకేశ్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జేడీ రామ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలసట ఎరుగని యోధులు వైద్యులు

**డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ భార్గవ్‌ను సన్మానించిన బట్టు మంజుల**



**పాల్వంచ, జూలై 1 (తెలంగాణ వాణి):**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ భార్గవ్‌ను దిశా వెల్ఫేర్ ఫౌండేషన్ మండల అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు, సేవాలాల్ మహిళా సేన జిల్లా ప్రధాన కార్యదర్శి, జేఏసీ కో–కన్వీనర్ బట్టు మంజుల శాలువాతో సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తున్న వైద్యుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మ, సరోజా, స్టాఫ్ నర్సుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, జూలై 01(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను స్వయంగా పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజూ 24 గంటలూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు, మందులను ఉచితంగా అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి, వైద్యం సరిగ్గా అందుతుందా, వసతులు ఎలా ఉన్నాయనే వివరాలను ఆరా తీశారు. ప్రజలు ప్రసవాలు, ఇతర చికిత్సల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని, అప్పుడే ఆసుపత్రికి వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని అధికారులకు వివరించారు. ఆసుపత్రి ప్రాంగణంలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, నవజాత శిశువుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆస్పత్రి పర్యవేక్షకులు సరోజ, అధికారులు గోపాల్ సింగ్, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులకు 'ఎక్సలెన్స్ అవార్డ్స్--2026' ప్రదానం

**పెద్దపల్లి, జూలై 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'ఎక్సలెన్స్ అవార్డ్స్--2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మేనేజర్ సుమన్, అసిస్టెంట్ మేనేజర్ వినయ్, లీగల్ అడ్వైజర్ రవీందర్ ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి



అభినందించారు.ఈ సందర్భంగా గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్‌ను బ్యాంకు ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. అనంతరం అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయం వారి కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గాయత్రీ విద్యాసంస్థల కరస్పాండెంట్ రజని దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగడం శుభపరిణామం

**జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము**

**రాయికల్, జూలై 1 (తెలంగాణ వాణి)**
: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నూతన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం వల్ల ఈ విద్యాసంవత్సరం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందన్నారు. విద్య వ్యాపార వస్తువు కాదని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మండల విద్యాధికారి ఎస్. రాఘవులు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన అందుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామ



సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు ముగ్గురు ప్రైవేట్ ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామగుండంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం ఎప్పుడంటూ నిరసన

**2018లో కేంద్ర అనుమతి.. ఇప్పటికీ ప్రారంభం కాని పనులు**

**పెద్దపల్లి, జూలై 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
రామగుండంలో ప్రతిపాదిత 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణంలో జాప్యానికి నిరసనగా స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు మద్దెల దినేష్, ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ, 2018లో కేంద్ర ప్రభుత్వం ఆస్పత్రికి అనుమతి ఇచ్చినా, భూకేటాయింపు, పరిపాలనా జాప్యాల కారణంగా ఇప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ పరిధిలో సుమారు 60 వేల మంది కార్మికులు ఉన్నప్పటికీ, సరైన వైద్యసేవలు అందడం లేదని పేర్కొన్నారు.రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ఆస్పత్రి పనులను వెంటనే ప్రారంభించాలని, లేనిపక్షంలో అన్ని స్వచ్ఛంద సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక




సంఘం నాయకులు ఎం. గౌస్, వై. లెనిన్‌తో పాటు కంకటి రవి, బిళ్ల శ్రీదేవి, సరిత, లక్ష్మి, కొండూ రమాదేవి, కె. సుశీల, ఇమ్మడి శారద, మేకల శోభ, మండల శ్రీనివాస్, నజీర్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1 న గీతం 17వ గ్రాడ్యుయేషన్ డే



**పటాన్ చెరు, జూలై 1,(తెలంగాణ వాణి రిపోర్టర్):**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు తన విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక కీలక ఘట్టాన్ని సూచించే 17వ పట్టభద్రుల ప్రదానోత్సవం (గ్రాడ్యుయేషన్ డే)ను ఆగస్టు 1, 2026న (శనివారం) నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. 2025–26 విద్యా సంత్సరంలో అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ), పీహెచ్.డీ. కోర్సులను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు ఈ పట్టభద్రులు ప్రదానోత్సవంలో పాల్గొనడానికి అర్హులని తెలియ జేశారు. ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ వంటి వివిధ విభాగాలకు చెందిన పట్టభద్రులు తమ విద్యాపరమైన విజయాలను వేడుకగా జరుపుకోవడానికి ఈ కార్యక్రమం వేదిక కానుందన్నారు.అర్హులైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి 2026, జూలై 3 నుంచి 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేర్ల నమోదు (రిజిస్ట్రేషన్), స్నాతకోత్సవానికి సంబంధించిన సమగ్ర వివరాలు, మార్గదర్శకాల కోసం విద్యార్థులు గీతం అధికారిక వెబ్ సైట్ ఢఢఢ.స్త్రఱ్ణఎ.వఎబ ను సందర్శించాలన్నారు. తమ వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాలలో తదుపరి దశను ప్రారంభించబోతున్న విద్యార్థులకు, యూనివర్సిటీ నాయకత్వం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రముఖ అతిథుల సమక్షంలో తమ విద్యాపరమైన విజయాలను గుర్తుచేసుకునే అవకాశాన్ని ఈ పట్టభద్రుల ప్రదానోత్సవం కల్పిస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల: జూలై 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోరుట్ల పట్టణ కేంద్రంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని



అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ హకీమ్, సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి: సీపీఐ

**చిగురుమామిడి, జూలై 1 (తెలంగాణ వాణి విలేకరి):**
ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీపీఐ నాయకులు మండల డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన ఓసీ వర్గాలకు చెందిన అర్హులందరికీ ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఎల్–1, ఎల్–2, ఎల్–3 కేటగిరీల పేరుతో అర్హులకు అన్యాయం జరుగుతోందని, మరోసారి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించాలని డిమాండ్ చేశారు.డిమాండ్లు నెరవేర్చకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,బోయిని వల్లభాయ్



పటేల్,మావురపు రాజు,మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్,మండల కౌన్సిల్ సభ్యులు గోలీ బాపు రెడ్డి, ఎం.డి.ఉస్మాన్ పాషా,ఎలగందుల రాజు,మొగిలి ఓదెలు, తమ్మిశెట్టి రవీందర్, రాకం అంజవ్వ,చెంచల రవి, పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రైతులు అధిక లాభాలు పొందేందుకు ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం మామడ మండలం పరిమండల్ గ్రామంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, రైతులు పండించిన దిగుబడికి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఇతర పంటలతో పోలిస్తే నీటి అవసరం తక్కువగా ఉండటంతో పాటు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని చెప్పారు. అవసరానికి మించి ఎరువులు వాడకుండా నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమణ, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ల వేషధారణలో చిన్నారుల సందడి



**భైంసా, జూలై 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా భైంసాలోని ఆల్‌ఫోర్స్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు డాక్టర్ల వేషధారణలో ఆకట్టుకుని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డెంటల్ వైద్యుడు డా. మనోజ్ కుమార్, హోమియోపతి వైద్యుడు డా. మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, దంత సంరక్షణ, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు వైద్యులను శాలువాలతో సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూలై 1 (తెలంగాణ వాణి విలేకరి):**
కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ బీ బ్లాక్‌లో కొనసాగుతున్న నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత డ్రైనేజీ లైన్లు దెబ్బతినడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి కొత్త అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంజూరు చేయించినట్లు తెలిపారు. పనులు పూర్తయితే డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జులై 3న మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్స్




**ధర్మారం :జూలై 01( తెలంగాణ వాణి )**
ధర్మారం మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో 2026–2027 విద్యా సంవత్సరానికి ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం లో మిగిలిన సీట్ల భర్తీకి జులై 3న పాఠశాల ఆవరణలో అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఈరవెలని రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 నుండి అడ్మిషన్ల ప్రక్రియ చేపడతామని అర్హులైన విద్యార్థులు టీసి, మార్కుల మెమోలు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఇతర సంబంధిత ధ్రువపత్రాలతో హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# ఇన్నోసెంట్ కైయా' సెంచరీ

- బంగ్లాదేశ్‌పై ఇన్నింగ్స్ తేడాతో జింబాబ్వే ఘన విజయం.!
- ఇన్నింగ్స్ 85 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ చిత్తు





**హరారే, జూన్ 30:** హరారే వేదికగా జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు అన్ని విభాగాల్లో అద్భుత ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను ఇన్నింగ్స్ 85 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. ఓపెనర్ ఇన్నోసెంట్ కైయా కెరీర్‌లో తొలి టెస్టు సెంచరీతో చెలరేగగా, బౌలర్లు సమిష్టిగా రాణించి జింబాబ్వేకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇన్నోసెంట్ కైయా 227 బంతుల్లో 17 ఫోర్లతో 140 పరుగులు చేసి జింబాబ్వే భారీ స్కోరుకు పునాది వేశాడు. బ్రియాన్ బెన్నెట్ (59), కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ (60), వెస్లీ మధేవెరే అజేయంగా 77 పరుగులు చేయడంతో జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 410 పరుగులు చేసింది. భారీ లక్ష్యాన్ని ఎదుర్కొన్న బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో మొమినుల్ హక్ (60) మినహా మిగతా బ్యాటర్లు విఫలమవడంతో కేవలం 140 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఫాలోఆన్ ఆడిన బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లోనూ నిలదొక్కుకోలేక 185 పరుగులకే కుప్పకూలింది. ముష్ఫికుర్ రహీమ్ (34), కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో (30) కొంత ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబాని రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు పడగొట్టగా, రిచర్డ్ నగరవా మూడు వికెట్లు తీసి విజయాన్ని ఖాయం చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లోనూ నగరవా, ముజరబాని, న్యూమన్ న్యాంహురి అద్భుత బౌలింగ్‌తో బంగ్లాదేశ్‌ను కట్టడి చేశారు. ఇదిలా ఉండగా, ఇన్నోసెంట్ కైయా ఇటీవల అసాధారణ ఫామ్‌లో కొనసాగుతున్నాడు. గత 11 ఇన్నింగ్స్‌ల్లో ఏడు సెంచరీలు బాదిన ఈ 33 ఏళ్ల బ్యాటర్, 2026 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు 110కు పైగా సగటుతో 995 పరుగులు సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆలస్యంగా అరంగేట్రం చేసిన కైయా ఇప్పటివరకు మూడు టెస్టుల్లో ఒక సెంచరీ, ఒక అర్ధసెంచరీ నమోదు చేయగా, వన్డేల్లో 450, టీ20ల్లో 290 పరుగులు చేశాడు. ప్రస్తుతం జింబాబ్వే క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా నిలుస్తున్నాడు.



# ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ ఆండ్రీవాకు వింబుల్డన్‌లో ఘన ఆరంభం

**లండన్, జూన్ 30 :** ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ మీర్రా ఆండ్రీవా వింబుల్డన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో తన జోరును కొనసాగిస్తూ శుభారంభం చేసింది. తొలి రౌండ్‌లో పోలండ్‌కు చెందిన మాగ్దా లినెట్‌పై 7-5, 6-4 సెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసి రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. ఐదో సీడ్‌గా బరిలోకి దిగిన 19 ఏళ్ల ఆండ్రీవా ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. కీలక పాయింట్లలో స్థిరమైన ప్రదర్శన కనబరుస్తూ ప్రత్యర్థిపై ఆధిపత్యం చూపించింది. మొదటి సెట్‌లో తీవ్ర పోరాటం జరిగినప్పటికీ, కీలక గేమ్‌లను తనవైపు తిప్పుకుని సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ మ్యాచ్‌ను 7-5, 6-4తో ముగించింది. ఈ విజయంతో ఆమె రెండో రౌండ్‌లోకి అడుగుపెట్టగా, అక్కడ ఆమెకు మరింత కఠిన పరీక్ష ఎదురుకానుంది. డిఫెండింగ్ వింబుల్డన్ ఛాంపియన్ బార్బోరా క్రెజికోవాతో ఆమె తలపడనుంది. ఈ మ్యాచ్‌పై ఇప్పటినుంచే టెన్నిస్ అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. గతేడాది వింబుల్డన్‌లో ఆండ్రీవా క్వార్టర్ ఫైనల్ వరకు అద్భుతంగా రాణించి, ఆఖరి దశలో ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆ అనుభవంతో ఈసారి మరింత పటిష్టంగా బరిలోకి దిగిన ఆమె, టైటిల్ గెలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇటీవల ఫ్రెంచ్ ఓపెన్‌లో తన కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సాధించిన ఆండ్రీవా, అతి పిన్న వయసులో ఈ ఘనత సాధించిన రెండో మహిళా టెన్నిస్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. వింబుల్డన్ మాజీ ఛాంపియన్ కొన్చితా మార్టినెజ్ శిక్షణలో రాణిస్తున్న ఆమె, ప్రస్తుతం ప్రపంచ టెన్నిస్‌లో అత్యంత వేగంగా ఎదుగుతున్న యువ సంచలనంగా నిలుస్తోంది.

# మహిళల టీ20 సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియా-వెస్టిండీస్ పోరు




**లండన్, జూన్ 30 :** మహిళల టీ20 ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్లు తలపడబోతున్నాయి. లండన్‌లోని ది ఓవల్ మైదానంలో ఈ కీలక మ్యాచ్ జరగనుంది. రాత్రి 7:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ పోరు ఫైనల్‌కు చేరే జట్టును నిర్ణయించనుండటంతో క్రికెట్ ప్రపంచం మొత్తం ఈ మ్యాచ్‌పై దృష్టి పెట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా ఈ టోర్నీలో అద్భుత ఫామ్‌లో ఉంది. లీగ్ దశలో ఒక్క ఓటమి కూడా లేకుండా సెమీఫైనల్‌కు చేరి తన ఆధిపత్యాన్ని చూపించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా బలంగా ఉన్న ఈ జట్టు టైటిల్ గెలిచే ప్రధాన ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఇక హేలీ మాథ్యూస్ నాయకత్వంలోని వెస్టిండీస్ జట్టు కూడా పోరాట పటిమతో సెమీఫైనల్‌కు చేరింది. కొన్ని మ్యాచ్‌ల్లో ఇబ్బందులు ఎదురైనా కీలక సమయాల్లో రాణించి ముందుకు సాగింది. 2016లో ఆస్ట్రేలియాపై ఫైనల్ విజయం సాధించిన అనుభవంతో ఈసారి కూడా సంచలనం సృష్టించాలని ఆ జట్టు లక్ష్యంగా పెట్టుకుంది.

# ఆసియా క్రీడల కోసం భారత మహిళల క్రికెట్ జట్టు ప్రకటన

**న్యూఢిల్లీ, జూన్ 30 :** రాబోయే 2026 ఆసియా క్రీడల కోసం బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత మహిళల క్రికెట్ జట్టును ప్రకటించింది. జపాన్‌లోని ఐచి--నగోయా వేదికగా సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్న ఈ ప్రతిష్టాత్మక క్రీడల్లో భారత్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. జట్టుకు కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ కొనసాగుతుండగా, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన బాధ్యతలు చేపట్టనున్నారు. ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్ జట్టులో ఒకే ఒక్క మార్పు చేస్తూ, వికెట్ కీపర్ యస్తికా భాటియా స్థానంలో యువ వికెట్ కీపర్ జి. కమలినికి అవకాశం కల్పించారు. మిగతా జట్టు యథాతథంగా కొనసాగడం జట్టు కూర్పులో స్థిరత్వాన్ని సూచిస్తోంది. బ్యాటింగ్ విభాగంలో హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్ కీలక పాత్ర పోషించనున్నారు. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ జట్టుకు సమతూకం తీసుకురానుండగా, వికెట్ కీపింగ్ బాధ్యతలను రిచా ఘోష్ ప్రధానంగా నిర్వర్తించనుంది. ఆమెకు బ్యాకప్‌గా కమలిని ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి పేస్ విభాగాన్ని నడిపించనుండగా, స్పిన్ విభాగంలో రాధా యాదవ్, శ్రీ చరణి కీలకంగా నిలవనున్నారు. అయితే యువ ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్ ఎంపిక ఆమె ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని బీసీసీఐ స్పష్టం చేసింది. భారత మహిళల జట్టు గత ఎడిషన్‌లో స్వర్ణ పతకం సాధించిన విషయం తెలిసిందే. అదే విజయాన్ని కొనసాగిస్తూ ఈసారి కూడా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బలమైన ప్రదర్శన ఇవ్వాలని జట్టు లక్ష్యంగా పెట్టుకుంది.



# వరల్డ్ కప్‌లో భారత్‌కు నిరాశ

## ర్యాంకింగ్స్‌లో తెలుగు అమ్మాయి హవా!

### ఐసీసీ టీ20 బౌలింగ్‌లో అగ్రస్థానం నిలబెట్టుకున్న శ్రీ చరణి

### వరల్డ్ కప్‌లో 14 వికెట్లతో మెరిసిన యువ స్పిన్నర్

**న్యూఢిల్లీ, జూన్ 30:** మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు సెమీఫైనల్‌కు చేరుకోలేకపోయినా.. తెలుగు యువ స్పిన్నర్ శ్రీ చరణి మాత్రం తన అద్భుత ప్రదర్శనతో ప్రపంచ క్రికెట్‌లో సత్తా చాటింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మంగళవారం విడుదల చేసిన తాజా మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రీ చరణి బౌలర్ల జాబితాలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రపంచకప్‌లో మొత్తం 14 వికెట్లు తీసి అత్యుత్తమ ప్రదర్శన చేసిన శ్రీ చరణి.. ఆస్ట్రేలియాతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లోనూ రెండు వికెట్లు పడగొట్టి తన స్థిరమైన ప్రదర్శనను కొనసాగించింది. భారత జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించినప్పటికీ ఆమె వ్యక్తిగత ప్రతిభకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయి.

#### బౌలర్ల జాబితాలో మార్పులు

టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ ఒక స్థానం మెరుగుపరుచుకుని మూడో స్థానానికి చేరుకుంది. ఆమె సహచర బౌలర్ లారెన్ బెల్ మూడు స్థానాలు ఎగబాకి నాలుగో ర్యాంక్‌ను దక్కించుకుంది. దక్షిణాఫ్రికా స్పిన్నర్ నాన్కులులేకో మ్లాబా ఐదో స్థానానికి చేరుకోగా, పాకిస్థాన్ బౌలర్ నష్రా సంధు తొమ్మిదో స్థానంలో నిలిచింది. మారిజానే కాప్, బ్రీ ఇల్లింగ్ కూడా తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు.

#### బ్యాటర్లలో వోల్ నంబర్ వన్

మహిళల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ జార్జియా వోల్ అగ్రస్థానాన్ని కొనసాగించగా, బెత్ మూనీ రెండో స్థానంలో నిలిచింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ మూడో స్థానానికి చేరుకుంది. శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు ఏడో స్థానంలోకి ఎగబాకగా, ఇంగ్లాండ్ ఓపెనర్ డ్యానీ వ్యాట్ హాడ్జ్ 11వ స్థానానికి చేరుకుంది. భారత్‌పై అర్ధశతకం సాధించిన ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఎలీస్ పెర్రీ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 17వ ర్యాంక్‌ను దక్కించుకుంది.

#### ఆల్‌రౌండర్లలో హేలీ మాథ్యూస్ అగ్రస్థానం

ఆల్‌రౌండర్ల విభాగంలో వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ అగ్రస్థానాన్ని కొనసాగించగా, న్యూజిలాండ్ స్టార్ అమేలియా కెర్ రెండో స్థానంలో నిలిచింది. ఐర్లాండ్‌కు చెందిన ఓర్లా ప్రెండర్‌గాస్ట్ సంయుక్తంగా మూడో స్థానానికి చేరుకుంది. మారిజానే కాప్, అన్నాబెల్ సదర్లాండ్ కూడా తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. ఇదిలా ఉండగా.. మహిళల టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌కు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు అర్హత సాధించాయి. లండన్‌లోని కెనింగ్టన్ ఓవల్ వేదికగా తొలి సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియా-వెస్టిండీస్ జట్లు తలపడనున్నాయి.





## మళ్లీ పాత రూట్లోకి అల్లరి నరేష్..

### పుట్టినరోజు కానుకగా 'రంభ ఊర్వశి మేనక' ఫస్ట్ లుక్ రిలీజ్!



టాలీవుడ్ సీనియర్ హీరో, కామెడీ కింగ్ అల్లరి నరేష్ నేడు తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. అయితే ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని తన అభిమానులకు ఆయన ఒక అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు. తన కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 65వ సినిమా టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా ప్రకటిస్తూనే, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ఖరారు చేశారు. ఈ చిత్రానికి 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సరికొత్త సోషియో ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను సెప్టెంబర్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అత్యంత ఘనంగా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. గత కొంతకాలంగా సీరియస్ ఎమోషనల్ కథలతో అలరించిన నరేష్, చాలా విరామం తర్వాత మళ్లీ తన మార్క్ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రానికి చంద్ర మోహన్ చింతడ దర్శకత్వం వహిస్తుండగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ కలయికలో వస్తున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. 'యముడికి మొగుడు' సినిమా తర్వాత దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం అల్లరి నరేష్ మళ్లీ ఒక ఫాంటసీ జానర్ వైపు అడుగులు వేస్తుండటంతో ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి "కామెడీ గోస్ కాస్మిక్" అనే ఒక క్రేజీ ట్యాగ్‌లైన్‌ను కూడా జత చేశారు, ఇది సినిమాలోని వినోద స్థాయి ఏ రేంజ్‌లో ఉండబోతోందో ముందే హింట్ ఇస్తోంది. ఇక తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే, ఇది నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆకాశంలో మేఘాల మధ్య దేవలోకానికి వెళ్లే మెట్లపై అల్లరి నరేష్ ఎంతో స్టైలిష్‌గా కూర్చుని ఉండటం, ఆయన చేతిలో రంభ, ఊర్వశి, మేనకల పేర్లు రాసి ఉన్న ఒక పురాతన శాసనం పట్టుకుని ఉండటం పోస్టర్‌లో కనిపిస్తోంది. అలాగే ఆయన చుట్టూ మేఘాలలో అప్సరసలు విహరిస్తున్న దృశ్యం ఫాంటసీ ఎలిమెంట్స్‌ను అద్భుతంగా ఎలివేట్ చేస్తోంది. రంగురంగుల గ్రాఫిక్స్‌తో, వైవిధ్యమైన డిజైన్‌తో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇంద్రలోకానికి, భూలోకానికి మధ్య జరిగే ఒక మాయాజాలం, అందులో నుంచి పుట్టే కడుపుబ్బ నవ్వించే కామెడీ, ఊహించని ట్విస్టులతో ఈ సినిమా సాగనుందని స్పష్టమవుతోంది. ఈ భారీ విజువల్ కామెడీ డ్రామాలో వెన్నెల కిషోర్, నరేష్ వికె, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ సారి నమ్మండి.. నేను మాట్లాడను

టాలీవుడ్ అక్కినేని అఖిల్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ లెనిన్. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే వైజాగ్ వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా ఈవెంట్‌కు హాజరైన అఖిల్ ఈ మూవీపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. నా సినిమా వచ్చి ఇప్పటికీ మూడేళ్లయిందని.. సారీ బ్రదర్.. ఈ విషయంలో నన్ను క్షమించాలంటూ అభిమానులను కోరారు అఖిల్. నా గుండెలపై చేయి వేసుకుని చెబుతున్నా.. ఈ సారి నేను మాట్లాడను.. కేవలం నా సినిమానే మాట్లాడుతుందన్నారు. ఇంతకుమించి నేనేం చెప్పకూడదు.. రెండు రోజులుగా నేను నిద్రపోలేదు.. కళ్లద్దాలు పెట్టుకుని వద్దామనుకున్నానని తెలిపారు. మిమల్ని చూస్తుంటే జూలై 10 వరకు పనిచేసే ఎనర్జీ వచ్చిందని అభిమానులను ఉద్దేశించి అఖిల్ మాట్లాడారు.





## రావు బహదూర్ మూవీ.. ట్రైలర్ రిలీజ్

సత్యదేవ్ హీరోగా వస్తోన్న లేటేస్ట్ సైకలాజికల్ థ్రిల్లర్ రావు బహదూర్. ఈ చిత్రానికి వెంకటేష్ మహా దర్శకత్వం వహంచారు. ఈ మూవీలో దీపా థామస్ హీరోయిన్‌గా నటించింది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది. గతంలో ఆయన డైరెక్ట్ చేసిన 'కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' చిత్రాలు టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్నాయి. ఈ చిత్రాన్ని మహేశ్ బాబు, నమ్రతా శిరోద్కర్ సొంత నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ మహేశ్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైంది. ఈ ట్రైలర్ ట్రైలర్ చూస్తుంటే సైకలాజికల్ థ్రిల్లర్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. మునుపెన్నడు చూడని తెలుగు సినిమా రావు బహదూర్ అంటూ ఒక్కసారిగా అంచనాలు పెంచేశారు మహేశ్ బాబు. కాగా.. ఈ చిత్రంలో వికాస్ ముప్పాల, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, కునాల్ కౌశిక్, మాస్టర్ కిరణ్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు స్మరణ్ సాయి సంగీతమందించారు.

## సుడిగాలి సుధీర్ సినిమా.. 'లైలం బాబు'గా శివాజీ



సుడిగాలి సుధీర్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ 'లైలం బాబు' అనే పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. శివాజీ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పోస్టర్‌లో నల్లటి దుస్తులు, పంచెకట్టుతో రాతి సింహాసనంపై కూర్చొని, చేతిలో సీసా పట్టుకుని శివాజీ కనిపించిన తీరు ఆయన పాత్రలోని పవర్ ని చూపిస్తోంది. 'లైలం బాబు' పాత్రలో శివాజీ తన కెరీర్‌లోనే అత్యంత పవర్‌ఫుల్ అవతార్‌లో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ తో సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.



## పొలిటికల్ ఎంట్రీపై రాఘవ లారెన్స్ యూటర్న్.. అభిమానులకు భారీ షాక్!

నటుడు రాఘవ లారెన్స్ రాజకీయ ప్రవేశంపై గత కొద్దిరోజులుగా కోలీవుడ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ జోరుగా చర్చ సాగుతోంది. తను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలా వద్దా అనే నిర్ణయాన్ని పూర్తిగా తన అభిమానులకే వదిలేస్తున్నట్లు లారెన్స్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పోటీ చేసి తప్పుకున్న తిరుచ్చి ఈస్ట్ (తిరుచిరాపల్లి తూర్పు) నియోజకవర్గం నుంచి లారెన్స్ బరిలోకి దిగబోతున్నారంటూ సోషల్ మీడియాలో విపరీతంగా రూమర్స్ చక్కర్లు కొట్టాయి. ఈ నేపథ్యంలో వాటన్నింటికీ అడ్డుకట్ట వేస్తూ, తన రాజకీయ భవిష్యత్తుపై లారెన్స్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. తాజాగా మంగళవారం మధ్యాహ్నం సోషల్ మీడియా వేదికగా దాదాపు 16 నిమిషాల నిడివి గల ఒక సుదీర్ఘమైన వీడియోను పోస్ట్ చేసిన లారెన్స్, తన పొలిటికల్ ఎంట్రీపై పూర్తి క్లారిటీ ఇచ్చారు. వైరల్ అవుతున్న వార్తల్లో నిజం లేదని, తాను తిరుచిరాపల్లి తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే అంతటితో ఆగకుండా, తాను ఎన్నికల్లో పోటీ చేయనంత మాత్రాన రాజకీయాల్లోకి రానని అనుకోవద్దని వ్యాఖ్యానించాడు. ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ కేవలం సినిమాలపైనే ఉందని, ఒప్పుకున్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడమే తన మొదటి ప్రాధాన్యతని వివరించారు. తాను ప్రత్యక్షంగా ఎన్నికల్లో నిలబడకపోయినా, తన ట్రస్ట్ ద్వారా సమాజానికి చేసే సేవలు మరియు సహాయ కార్యక్రమాలు ఎప్పటిలాగే నిరంతరాయంగా కొనసాగుతాయని ఈ కాంచన హీరో వెల్లడించారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com